క్లుప్తంగా

సకాలంలో పిల్లలకు టీకాలు వేయించాలి



ఉత్తరబ్రాహ్మణపల్లెలో గర్భవతులకు సూచనలిస్తున్న పీహెచ్ఎన్ భారతి

తవణంపల్లె: పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని పీహెచ్ఎన్ భారతి, హెల్త్ సూపర్వైజర్ శ్రీహరి తెలిపారు. మండలంలోని ఉత్తరబ్రాహ్మణపల్లె అంగన్వాడీ కేంద్రంలో శనివారం పిల్లలకు టీకాలు వేయించే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వైద్య సిబ్బందికి, ఆశా వర్కర్లకు సూచనలు, సలహాలిచ్చారు. గర్భవతులకు ఏఏ మందులు, మాత్రలు ఇస్తున్నారని ఆరా తీశారు. గర్భిణులు రక్త హీనత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గర్భవతులకు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రంలో పోషికాహారం అందజేశారు. ఏఎన్ఎం శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్త మనెమ్మ, ఎంఎల్హెచ్పీ భార్గవి, ఆశావర్కర్లు ధనలక్ష్మి, శాంతి పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట



గోపూజ చేస్తున్న గల్లా రామచంద్రనాయుడు దంపతులు

పూతలపట్టు: మండలంలోని పేటమిట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అమరరాజా కంపెనీ వ్యవస్థాపకులు గల్లా రామచంద్రానాయుడు శాంతి హోమం, గోపూజ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తుల నడుమ ధ్వజస్తంభాన్ని ప్రతిష్టించారు. ఆలయ కుంభాభిషేకం ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్లా అరుణకుమారి, సర్పంచ్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలను అందరికీ అందజేస్తాం



పేయనపల్లెలో అక్షింతలు అందజేస్తున్న భక్తులు

గుడిపాల: అయోధ్య అక్షింతలను ప్రతి ఒక్కరికీ అందజేస్తామని అయోధ్య రామభక్తులు అన్నారు. బండపల్లె, పేయనపల్లె పంచాయతీలలో శనివారం రాత్రి రామభక్తులు గ్రామాల్లో ఉన్న కుటుంబాలకు అయోధ్య రామ అక్షింతలను భజనలు చేసి ఇంటింటా అందజేశారు. ఇచ్చిన అక్షింతలను పూజ రూముల్లో పెట్టుకొని జనవరి 22వ తేదీన కుటుంబసభ్యులందరూ తలపై చల్లుకోవాలని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

గుడిపాల: రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలైనట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. ఆయన కథనం మేరకు, పానాటూరుకు చెందిన గజేంద్ర(29) శుక్రవారం రాత్రి చిత్తూరు నుంచి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి బయల్దేరాడు. మార్గమధ్యంలో అనుపు గ్రామం వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే 108 వాహనంలో ఆయన్ను రాణిపేట సీఎంసీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ



హెల్త్కార్డులను అందజేస్తున్న హరిప్రసాద్

బంగారుపాళెం: మండలంలోని సంక్రాంతి పల్లె, తగ్గువారిపల్లె గ్రామాల్లో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర సమావేశాలను నిర్వహించారు. ఇన్చార్జి ఎంపీడీవో హరిప్రసాద్ కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం లబ్ధిదారులకు ఆయుష్మాన్ భారత్ హెల్త్కార్డులను అందజేశారు. ఇన్చార్జి ఈఓపీఆర్డీ దుర్గాప్రసాద్, వ్యవసాయాధికారి చిట్టిబాబు, డాక్టర్ దిలీప్, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి భానుప్రకాష్ పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

కార్వేటినగరం: పట్టణంలో ప్రసిద్ది రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం తహసీల్దార్ రవికుమార్ కుటుంబ సభ్యులు 3 వందల మందికి అన్నదానం చేశారు. టీటీడీ ఆలయ అధికారి సురేష్కుమార్ మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రతి భక్తుడు ముందుకొచ్చి శుక్రవారం, శనివారంలోనే కాకుండా రోజూ అన్నదానం చేయాలని కోరారు.

ఒకటో వార్డులో రోడ్లు ఊడ్చుతున్న కార్పొరేటర్ శ్రీకాంత్, తేనెబండలో వీధులు శుభ్రం చేస్తున్న అయ్యప్ప స్వామి భక్తులు, బజారు వీధిలో మురుగు కాలువలు శుభ్రం చేస్తున్న స్థానికులు







నగర స్వచ్ఛతలో మేము సైతం...

- పారిశుద్ధ్య పనుల్లో కార్పొరేటర్లు, ఎన్జీవోలు, యువత
- కమిషనర్ అరుణ పిలుపునకు విశేష స్పందన

చిత్తూరు అర్బన్: నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి మేము సైతం.. అంటూ కార్పొరేటర్లు, ఎన్జీవో సభ్యులు, యువత ముందుకు వచ్చి పనులు చేశారు. మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమ్మె నేపథ్యంలో, నగరంలో పారిశుద్ధ్య నిర్వహణకు తమ వంతు సహకారం అందించాలని నగర కమిషనర్ అరుణ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం కమిషనర్ స్వయంగా చీపురు పట్టి వీధులను శుభ్రం చేస్తూ.. యువత, ఎన్జీవోలు, మహిళలు, వార్డు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కమిషనర్ పిలుపుతో శనివారం పలువురు కార్పొరేటర్లు, ఎన్జీవో సభ్యులు, యువత ముందుకు వచ్చి పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.

- నగర పరిధిలో పెనుమూరు క్రాస్ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ శ్రీకాంత్, స్థానిక ప్రముఖులు శివకుమార్, చెన్నకేశవరెడ్డి చీపురు చేతపట్టి వీధులను శుభ్రం చేశారు.
- 43వ వార్డులో స్థానిక కార్పొరేటర్ వెంకటరమణ చీపురు పట్టి వీధులను శుభ్రం చేశారు. వ్యర్థాలను లోడింగ్ చేశారు.
- 42వ వార్డులో కార్పొరేటర్ శశి కుమార్, స్థానిక యూత్ సభ్యులతో కలిసి కాలువలు, వీధులను శుభ్రం చేశారు.
- సీప్యాక్ స్వచ్ఛంద సభ్యులు రాంబాబు 29వ వార్డులో మురుగునీటి కాలువను శుభ్రం చేశారు.
- ఐహెచ్ఆర్సీ ఆధ్వర్యంలో శోభారాణి, సభ్యులు చర్చి వీధిలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.
- 22వ వార్డులో స్థానిక ముత్యాలమ్మ గుడి ప్రాంతాన్ని అయ్యప్ప మాల ధరించిన స్వాములు శుభ్రం చేశారు.



తోటపాళెంలో వ్యర్థాలు తొలగిస్తున్న కార్పొరేటర్ రమణ

ఘనంగా స్నాతకోత్సవం



అనంతపురం: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం- జేఎన్టీయూ(ఏ) 13వ స్నాతకోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది. యూనివర్సిటీ ఆడిటోరియంలో కట్టుదిట్టమైన భద్రతా పర్యవేక్షణలో జరిగిన వేడుకలో యూనివర్సిటీ చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. చిత్తూరుకు చెందిన దేవరాల కావ్య పట్టా అందుకున్నారు.

మైనారిటీలకు ఉచిత శిక్షణ

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ సీఈడీఎం ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కుట్టి స్టడీ సర్కిల్ డైరెక్టర్ పవన కుమారి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో గ్రూప్ 2 పరీక్షకు సన్నద్ధం అవుతున్న మైనారిటీ అభ్యర్థులకు 45 రోజుల పాటు ఉచితంగా తమ కోచింగ్ సెంటర్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న మైనారిటీ అభ్యర్థులు గ్రూప్–2 దరఖాస్తు ఫారం, ఆధార్కార్డు, రేషన్ కార్డు, కుల, ఆదాయ సర్టిఫికేట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 10వ తేదీలోపు జిల్లా కేంద్రంలోని మిట్టూరులో ఉన్న కుట్టి స్టడీ సర్కిల్లో సంప్రదించాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పైసా ఖర్చు లేకుండా ఇంటివద్దే వైద్యం

- గ్రామాలకు వెళ్లి సేవలందిస్తున్న 'ఫ్యామిలీ డాక్టర్'
- సీజనల్ వ్యాధులపై మారుమూల గ్రామాల ప్రజలకు అవగాహన

గుడిపాల: ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజలకు పైసా ఖర్చులేకుండా, సమయం వృథా కాకుండా ఇంటివద్దే వైద్యసేవలు అందుతున్నాయని బొమ్మసముద్రం పీహెచ్సీ డాక్టర్ రష్మిత అన్నారు. మండలంలోని చింతగుంటూరు గ్రామంలో శనివారం ఆమె ఆధ్వర్యంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శిబిరం ఏర్పాటుచేసి ఓపీ(అవుట్ పేషెంట్) సేవలందించారు. 65 మందికి వివిధ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులతో మంచంపైన ఉన్న రోగులకు వైద్య పరీక్షలు చేశారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శాంతకుమారి, ప్రియాంక, యమున, సుజాత పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ను వినియోగించుకోండి

యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి అనిల్కుమార్ నాయక్ కోరారు. మండలంలోని జంగాలపల్లె గ్రామ సచివాలయం ఆవరణలో శనివారం 104 సంచార వాహనం ద్వారా వైద్య సేవలను నిర్వహించారు. అనంతరం వైద్యులు రోగుల ఇంటివద్దకే వెళ్లి చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వారి ముంగిటకే ఉచిత వైద్య సేవలు తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా ఇంటివద్దకే వచ్చి చికిత్సలు చేసి ఉచితంగా మందులు అందించనున్నట్లు వివరించారు. ప్రతి నెలా మొదటి శనివారం గ్రామానికి వైద్య బృందం వచ్చి వైద్యసేవలు అందిస్తారని వివరించారు. ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ వైద్య సేవల్లో 14 రకాల పరీక్షలు చేసి 107 రకాల మందులు అవసరాన్ని బట్టి అందించనున్నట్లు వివరించారు. ఈ చికిత్సలలో చక్కెర వ్యాధిగ్రస్తులకు నెలకు సరిపడా మందులు ఉచితంగా అందిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సీహెచ్ఓ లక్ష్మీనారాయణ హెల్త్ సూపర్వైజర్ లక్ష్మీపతి, అసిస్టెంట్ సురేంద్ర, ఆరోగ్య కార్యకర్త గజలక్ష్మీ, ఆశ కార్యకర్త, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.





గుడిపాల: వైద్యసేవలు అందజేస్తున్న డాక్టర్ రష్మిత, ఇంటివద్దకే వెళ్లి రోగులకు చికిత్స చేస్తున్న వైద్యులు

అట్టహాసంగా పింఛన్ల పంపిణీ







తవణంపల్లె: పింఛన్లను పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, గుడిపాల: పింఛన్ అందజేస్తున్న జనార్దన్, యాదమరి: పింఛన్ అందిస్తున్న సర్పంచ్, వలంటీర్

తవణంపల్లె: అవ్వాతాతల కళ్లల్లో ఆనందం..సంతోషం చూడాలన్న ఆకాంక్షతో సీఎం జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాట ప్రకారం పింఛన్లు పెంచారు. అర్హులైన వారికి కొత్తగా పింఛన్లు మంజూరు చేశారు. ఇలా పెంచిన, నూతన పింఛన్లను శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో అట్టహాసంగా పంపిణీ చేశారు. బహిరంగ సభలో మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ వృద్ధులను ఆదుకోవడానికి జగనన్న రూ.3 వేల వరకు పింఛన్లు పెంచారని వివరించారు. ప్రతి ఇంటి ముంగిటకు సంక్షేమ పథకాలు అందాలన్నా, తెల్లవారకముందే పింఛను డబ్బులు చేతికి రావాలన్నా జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ హరిరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి సంక్షేమ ఫలాలను దక్కించుకోవాలన్నారు. జెడ్పీటీసీ సభ్యులు భారతి మాట్లాడుతూ వృద్ధులతో పాటు వితంతువులకు, ఒంటరి మహిళలకు, దివ్యాంగుల సంతోషం వారి ముఖాల్లో కనబడుతోందని చెప్పారు. ఎంపీడీఓ అబ్దుల్కలాం ఆజాద్ మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన పింఛన్లు 9,783 మందికి, నూతన పింఛన్లు 156 మందికి అందజేసినట్లు వివరించారు. గతంలో పింఛన్ల కోసం పంచాయతీ కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాలు చుట్టూ తిరిగే వారిని, జగనన్న మీ కష్టాలను చూసి వలంటీర్ల ద్వారా ఇంటికే వచ్చి డబ్బులు ఇస్తున్నారని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు ప్రకాష్ బాబురెడ్డి, మధుకుమార్, కిషోర్ రెడ్డి, పరమేశ్వరరెడ్డి, రమణారెడ్డి, రవిరెడ్డి, జగన్నాథరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కోదండ తదితరులు పాల్గొన్నారు.

రూ.3వేల పింఛన్ చరిత్రాత్మకం

గుడిపాల: సామాజిక పింఛన్ మొత్తాన్ని సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి రూ.3 వేలకు పెంచడం దేశంలోనే చరిత్రాత్మక ఘట్టమని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జనార్దన్ అన్నారు. 197 రామాపురం సచివాలయంలో కొత్తగా మంజూరైన పింఛన్లను శనివారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట మేరకు రూ.3వేలకు పింఛన్ పెంచారని గుర్తుచేశారు. వైఎస్సార్ చేయూత, పింఛన్లు, రైతు భరోసా, చేదోడు, ఫీజు రీయింబర్స్మెంట్, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన వంటి ఎన్నో బృహత్తర పథకాలతో సీఎం జగన్ను ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు కుమార్, వరదరాజులు, సుబ్రమణ్యం, వీఆర్ఓ రాజారాం, పంచాయతీ కార్యదర్శి మాధవ పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ ముమ్మరం

యాదమరి: మండలంలో పెంచిన పింఛన్ల పంపిణీ ముమ్మరంగా సాగుతోంది. మోర్దానపల్లె సర్పంచ్ మీనా శనివారం ఉదయం వలంటీర్లతో వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ల మొత్తాన్ని అందించారు. సర్పంచ్ మాట్లాడుతూ, జగనన్న పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ నగదు పెంచి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ నగదు ప్రస్తుతం రూ.3 వేలు పెంచి ఇచ్చారని వివరించారు. పంచాయతీలో గతంలో 467మందికి పింఛన్లు వచ్చేవని, ప్రస్తుతం మరో 11 మంది లబ్ధిదారులకు పార్టీలకతీతంగా పింఛన్లు వచ్చాయన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ రాబోవు ఎన్నికల్లో జగనన్నకు ఓటు వేసి గెలిపిస్తే ఈ పథకాలు అన్ని నిరంతరం ఉంటాయన్నారు.

జ్ఞాపకాలకు చిరునామా ఛాయాచిత్రాలే

- ఫొటోగ్రాఫర్ల భవన నిర్మాణ భూమిపూజలో మంత్రి ఆర్కేరోజా
- రాష్ట్ర స్థాయిలో రెండవ, జిల్లాలో ప్రథమంగా ఫొటోగ్రాఫర్స్ భవనం

నగరి : జ్ఞాపకాలకు చిరునామా ఛాయాచిత్రాలే అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీమునీశ్వర ఆలయ సమీపంలో ఎంపీ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నిర్మించే నగరి ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మధుర జ్ఞాపకాలకు చెరగని ముద్ర వేసేది ఫొటో, వీడియో గ్రాఫర్లే అన్నారు. టెక్నాలజీ ఎంత పెరిగినా ఫొటోగ్రఫీకి, వీడియో క్రేజ్ ఏమాత్రం తగ్గలేదన్నారు. ఫొటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘ భవనానికి భూమి పూజ చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. స్థానిక అసోసియేషన్ వారి కోరిక మేరకు భవన నిర్మాణానికి ఎంపీ నిధులు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. సంఘం రాష్ట్ర సెక్రటరీ మోహన్ రాజు మాట్లాడుతూ నేడు భవన నిర్మాణానికి చేసిన భూమి పూజ ఫొటో, వీడియో గ్రాఫర్లకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ భవనం పాలకొల్లులో ఒక్కటే ఉందని, నేడు నగరిలో రెండవ భవనం నిర్మిస్తున్నారన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇదే ప్రథమమన్నారు. సహకరించిన మంత్రి ఆర్కేరోజాకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శిల్పారామంలో ఈనెల 27వ తేదీన జరిగే ఫొటో ఎగ్జిబిషన్ పోస్టర్లను విడుదల చేశారు. సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు శివశంకర్, కౌన్సిలర్లు దయానిధి, గోపాల్రెడ్డి, మునికృష్ణారెడ్డి, ఇంద్రారెడ్డి, నాయకులు సలీం, చిన్నదొరై, నగరి పుత్తూరు ఫొటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న మంత్రి ఆర్కేరోజా

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కాణిపాకం(యాదమరి): కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆస్థాన మండపంలో శనివారం తిరుపతి ఆస్టర్ నారాయణాద్రి ఆస్పత్రి, వాసన్ ఐ కేర్ ఆస్పత్రి వైద్యులు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం ఉచిత వైద్య శిబిరానికి ఆలయ ఈఓ వెంకటేశు ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి వైద్యులు ఆలయ ఉద్యోగులకు, సిబ్బందికి, స్థానికులకు కంటి, చెవి, షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందించారు. ఆలయ ఈఓ వెంకటేశు మాట్లాడుతు కార్పొరేట్ ఆస్పత్రి వారు స్వామివారి దేవస్థానం పరిసరాల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, వైద్యులు, సాయికుమార్, క్యాంప్ ఇన్చార్జ్ వెంకటేష్ పాల్గొన్నారు.



చికిత్సలు చేసుకుంటున్న ఆలయ ఈఓ వెంకటేశు

ముగిసిన ఆడుదాం ఆంధ్రా పోటీలు





కబడ్డీ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు, అరగొండ హైస్కూల్లో ఖోఖో ఆడుతున్న మహిళలు

తవణంపల్లె: ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి సచివాలయ స్థాయిలో గత ఏడాది 26వ తేదీ నుంచి నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలు ముగిశాయి. మండలంలోని తవణంపల్లె, అరగొండ బాలుర హైస్కూల్లో శనివారం ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను పురుషులు, మహిళల విభాగంలో పోటాపోటీగా తలపడి తమ ప్రతిభను చాటుకున్నారు. మండలంలో సచివాలయ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయిలో పోటీలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఆటల పోటీలను నిర్వహించారు.

నగరాభివృద్ధికి కృషి చేద్దాం

చిత్తూరు రూరల్: అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా చిత్తూరు నగరాభివృద్ధికి కృషి చేద్దామని స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు సత్య, కేశవరెడ్డి పిలుపునిచ్చారు. చిత్తూరు నగరంలోని ప్రెస్క్లబ్లో శనివారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. వందేళ్ల చరిత్ర కలిగిన చిత్తూరు నగరాభివృద్ధికి కలసికట్టుగా పోరాడదామని చెప్పారు. ఇందులో అన్ని రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలన్నారు. అనంతరం ప్రధాన డిమాండ్లతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాండవమూర్తి, శోభారాణి, శివకుమార్, రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సభ్యులు

రోబోటికా పోటీల్లో 'బృందావన్' ప్రతిభ

చిత్తూరు కలెక్టరేట్ : తమిళనాడు రాష్ట్రం వేలూరు విట్లో శనివారం నిర్వహించిన రోబోటికా పోటీల్లో బృందావన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ఆ పాఠశాల చైర్మన్ శైలజా అన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రతి ఏడాది వేలూరు విట్లో రోబోటికా పోటీలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. తమ పాఠశాల నుంచి పాల్గొన్న ఉజ్వలేశ్వర్ (4 వతరగతి), దర్శన్ (6 వ తరగతి), వినీల్, సూర్యనారాయణ (8వ తరగతి) విద్యార్థులు సరికొత్త ప్రాజెక్టును ఏర్పాటు చేసి విజేతలుగా నిలిచి విట్ వైస్ ప్రెసిడెంట్ జీవీ సెల్వం నుంచి బహుమతులు అందుకున్నారని వెల్లడించారు.



బహుమతులు అందుకుంటున్న బృందావన్ విద్యార్థులు

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక



లక్ష్మీపతి



చంద్రశేఖర్



జగదీష్

బంగారుపాళెం: రాష్ట్రోపాధ్యాయ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా లక్ష్మీపతి, గౌరవ అధ్యక్షులుగా సంజీవి, ఉపాధ్యక్షులుగా అనిత, భాస్కరయ్య, బాబు, మాధవిలత, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, కోశాధికారిగా రామకృష్ణ, కార్యదర్శులుగా మార్కొండయ్య, పవిత్ర, అనుషా, వేణుపాల్, రమేష్, అసోసియేట్ అధ్యక్షులుగా జగదీష్, రామలింగారెడ్డి, ఆర్థిక కార్యదర్శులుగా దాము, చిరంజీవి, దామోదర్నాయుడు, శేఖర్, కన్వీనర్లుగా అశోక్, రామ్మోహన్, చంగల్రాయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గంటామోహన్, హమీద్బాషా, పార్థసారథి, సుధాకర్రెడ్డి, నరహరి, గిరిధర్, చంగల్రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన షెడ్యూలు దాఖల ఆస్తి **బంగారి జమిందారి హైస్కూల్ (B.Z.High School)**కు చెందినది. (Registered Under Societies Act XXI of 1969.S.No.13 of 1961 Dated 28.06.1961). Sri M.B.Subbaramappa Nayanivaru(President and Correspondent of B.Z.High School) గారు ఈ ఆస్తిపై హక్కుదారులై ఉన్నారు. ఈ దావా సొత్తులు పరాధీనము చేయుటకు చట్టప్రకారము ఎవరికి హక్కు లేదు. ప్రస్తుతము **వై.విద్యాధర్ S/o వై.వెంకటశివప్ప** తప్పుడు పత్రములు సృష్టించి దిగువ షెడ్యూలు ఆస్తిని అమ్ముటకు ప్రయత్నము చేయుచున్నారని తెలిసినది. కావున ఇందు మూలముగా తెలియజేయడమేమనగా సదరు ఆస్తిపై **శ్రీ ఎం.బి.సుబ్బరామప్ప నాయనివారు** గారి ప్రమేయము లేకుండా క్రయ,విక్రయ మరే ఇతర లావాదేవీలు జరిపిన అవి చెల్లనేరవు మరియు ఆస్తి లావాదేవీలపై మేము తీసుకొను క్రిమినల్,సివిల్ చర్యలకు బాధ్యులగుదురని హెచ్చరించడమైనది.

షెడ్యూలు:

చిత్తూరు జిల్లా,చిత్తూరు మునిసిపాలిటీ కార్పొరేషన్, స్వామిమేస్త్రి వీధి, సర్వే నెం. 479/1 విస్తీర్ణం 0.90 సెంట్లు డోర్ నెం.16–172,

హద్దులు : తూర్పు : స్వామి మేస్త్రి వీధి,పడమర : స్కేవంజర్ లేన్, ఉత్తరం : చర్చివీధి,దక్షిణం నటరాజన్ వగైరాల ఇండ్లు

S. సుబ్రమణ్యం రెడ్డి, న్యాయవాది, చిత్తూరు